

వనపర్తిలో రత్నమ్మ కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

మృతుల కుటుంబాలకు పరామర్శ

- రత్నమ్మకు నివాళులర్పించిన మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి టౌన్, డిసెంబర్ 24 : జిల్లా కేంద్రంలోని 33వ వార్డుకు చెందిన ఆర్య వైశ్య సంఘం నాయకుడు కేకే మూర్తి మాతృమూర్తి రత్నమ్మ ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషయాన్ని కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే మాజీ మంత్రి మృతురాలి ఇంటికి వెళ్లి రత్నమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పలుస రమేశ్‌గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వేణురెడ్డి, రాంరెడ్డి, ఉంగ్లం తిరుమల్, నగేశ్, రాము, కరీం తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

అలం పుల్ చౌరస్తా, డిసెంబర్ 24 : కర్నూల్ జిల్లా పంచలింగాలలో ఆనందమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో మంగళవారం ఎమ్మెల్యే విజయుడు గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతకు ముందుకు మృతురాలి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

ఆనందమ్మ పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

స్వయం ఉపాధికి ముందుకురావాలి

వనపర్తి టౌన్, డిసెంబర్ 24 : సిమెంట్ ,బూడిదతో చేసే ఇటుకల నిర్మాణ యూనిట్‌ను నెల కొల్పేందుకు మహిళలు, యువత ముందుకు రావాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రానున్న 5 ఏండ్ల కాలంలో దాదాపు 4.5లక్షల ఇండ్లను ఇందిరమ్మ పథకం కింద నిర్మించుందని తెలిపారు. ఇండ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ అని, ప్రతి గ్రామం, మండలం, మున్సిపాలిటీల్లో నిర్మించనున్న ఇందిరమ్మ ఇండ్లకు ఇటుకలు తప్పనిసరి అని, స్థానికంగా లభించే మట్టి ఇటుకల ఖరీదు అధికంగా ఉంటుందని , వాటి లభ్యత కూడా తక్కువగా ఉండడం వల్ల ఇందిరమ్మ ఇండ్లకు సిమెంట్ ఇటుకలు లేదా బూడిదతో తయారు చేసిన ఇటుకను ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వాడేందుకు అనుమతించింది అదువల్ల స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు, నిరుద్యోగ యువత ముందుకు వచ్చి ప్రతి మండలంలో కనీసం 3 సిమెంట్ ఇటుకల యూనిట్లు నెల కొల్పేందుకు ముందుకు రావాలని సూచించారు. యూనిట్లు నెలకొల్పేందుకు ఆసక్తి ఉన్న యువత జిల్లా గ్రామీణ అభివృద్ధిశాఖ అధికారిని సంప్రదించాలని సూచించారు.

ఆరోగ్యంపై అవగాహన ఉండాలి

ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ సూచన మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా షుగర్, బీపి పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. కలెక్ట రేట్‌లోని పని చేస్తున్న అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకున్నారు. మొత్తం 182 మంది శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకోగా 27 మందికి డయా బెటిస్ నిర్ధారణ అయినట్లు, 10 మందికి బీపీ నిర్ధారణ అయినట్లు, టీబీ ఎక్స్‌రే 113 మందికి చేయగా మూడు అనుమానిత కేసులు నమోదైనట్లు జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాం, సాయినా యక్ష్ణి, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజ నీర్ మల్లయ్య, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ ఉన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

వనపర్తి టౌన్, డిసెంబర్ 24 : గిరిజన భవన్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ అన్నారు. మంగళవారం వనపర్తి మండలంలోని రాజపేట గ్రామ శివారులో నిర్మిస్తున్న గిరిజన భవన్‌ను ఆయన ఆక స్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన భవన్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. గిరిజన భవన్ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులకు ఆదేశించారు.

గ్రూప్-4 సాధించిన విద్యార్థులకు సన్మానం

ఉద్యోగాలు సాధించిన పూర్వ విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

వనపర్తి టౌన్, డిసెంబర్ 24 : గ్రూప్-4 ఉద్యోగ నియామకాల్లో జిల్లా కేంద్రంలోని సీవీ రామన్ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థులు ప్రతిభ కనబర్చి 10 మంది జూనియర్ అసిస్టెంట్లుగా ఉద్యోగం సాధించారు. ఉద్యోగం సాధించిన పూర్వ విద్యార్థులను సీవీ రామన్ కళాశాల యాజమాన్యం శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ వీరయ్య మాట్లాడుతూ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఉద్యోగం సాధించడం సంతో షంగా ఉందని, 10 మంది ఉద్యోగాలు సాధించి ఆర్డీవో, కలెక్టరేట్, ఇతర ప్రాంతాల్లో జూనియర్ అసిస్టెంట్లుగా విధుల్లో చేరినట్లు చెప్పారు. కార్యక్రమంలో కరస్పాండెంట్‌డాక్టర్ కె.వీరయ్య, సొసైటీ జాయింట్ కార్యదర్శి వెంక ట్రెడ్డి, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజ నీర్ మల్లయ్య, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ ఉన్నారు.

విద్యారంగాన్ని కాపాడేలా కృషి

మాట్లాడుతున్న సింహాచలం

వనపర్తి టౌన్, డిసెంబర్ 24 : ప్రాథమిక, ఉన్నత విద్యా రంగాన్ని టీఎస్ యూటీఎఫ్ కాపాడే విధంగా కృషి చేస్తుందని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సింహాచలం అన్నారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో 5వ ప్రతిని ధుల మహాసభలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక విద్యను రక్షించే బాధ్యత ప్రభుత్వం ఉందని, పేద విద్యార్థులకు నాణ్య మైన విద్యను అందించాలని కోరారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యా యుల పోస్టులను భర్తీ చేయాలని, ఉపా ధ్యా యులకు రావాల్సిన నాలుగు డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా రవిప్రసా ద్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కృష్ణయ్య, ఉపా ధ్యక్షులుగా వెంకటేశ్, జ్యోతి, కోశా ధికారిగా తిమ్మప్పతోపాటు కార్యదర్శిగా హామీద్, సభ్యులుగా శ్రీనివాస్‌గౌడ్, చిరం జీవి, సూరయ్య, బక్కన్న, వెంకటేశ్, మురళి, అగ్రిప, అరుణ, అశ్విని, రియాజ్, బాలీశ్వర్, రాములు, చెన్నకే శవులు, జి.కృష్ణ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా గోపాల్ వ్యవహరించారు.

పట్టువీడని సమగ్ర శిక్షా ఉద్యోగులు

- 15 రోజులుగా సమ్మెబాట
- డిమాండ్లు పరిష్కరించాలంటూ దీక్షలు
- మూతపడిన ఎంఈవో కార్యాలయాలు
- కేజీబీవీల్లో స్తంభించిన విద్యాబోధన
- అయోమయంలో విద్యార్థినుల తల్లిదండ్రులు
- పట్టించుకోని ప్రభుత్వం

గద్వాలలో నిరసన దీక్ష చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు

అయిజ, డిసెంబర్ 24 : సమగ్ర శిక్షా అభియాన్‌లో విధులు నిర్వ హిస్తున్న కాంట్రాక్టు ఉద్యో గులు ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా డిమాండ్లు పరిష్కరించాలని సమ్మె బాట పట్టారు. దాదాపు 14 రోజులుగా ఎస్ఎస్ఏ ఉద్యోగులు జిల్లా కేంద్రంలో నిరవధిక సమ్మె చేపడు తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే సమగ్ర శిక్షా ఉద్యో గులను వంద రోజుల్లోనే విద్యాశాఖలో విలీనం చేస్తామని గతంలో సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్నోసార్లు వినతిపత్రాలు సమర్పించినా ప్రభుత్వం స్పందించక పోవడంతో సమగ్ర శిక్షా ఉద్యోగులు నిరసన దీక్షలకు దిగారు. సమగ్ర శిక్షా అభియాన్‌లో భాగంగా జిల్లాలోని 11 విభాగాల్లో ఉద్యోగులు విధులు నిర్వ హిస్తున్నారు. వీరిలో సీఆర్పీలు, సీఆర్టీలు, స్పెషల్ టీచర్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, కంప్యూ టర్ ఆపరేటర్లు, డీఈవో కార్యాలయ సిబ్బంది, పీటీఐ, పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లు ఉన్నారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులు నిరసన దీక్షలకు దిగడంతో కేజీబీవీల్లో విద్యాబో ధన, ఎంఈవో కార్యాలయాల్లో డేటా ఎంట్రీ స్తంభించింది. డిమాండ్ల సాధనే లక్ష్యంగా అన్ని శాఖల్లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యో గులు జేఏసీగా ఏర్పడి నిరసన దీక్షకు దిగారు. ఉద్యోగులు దీక్షలకు దిగడంతో విద్యాశాఖలో ఆన్‌లైన్‌లో వివరాల నమోదు ప్రక్రియ పూర్తిగా నిలిచి పోయింది. దీంతో వంట ఏజన్సీల బిల్లుల చెల్లింపు, ఉపాధ్యా యుల జీతాల చెల్లింపునకు చేపట్టాల్సిన చర్యల గురించి ఎంఈవోలు అష్టకష్టాలు పడు తున్నారు. కేజీబీవీలు, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో బోధన నిలిచి పోవడంతో విద్యార్థులు కేవలం భోజనం చేయడం, పుస్తకాలను తిప్పేయడం తోనేకాలం వెళ్ల డీస్తున్నారు. పదో తరగతి, ఇంటర్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాల్సిన సమయంలో ఎస్ఎస్ఏ ఉద్యోగులు దీక్షలు చేపట్టడం, ప్రభుత్వం ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించేందుకు ముందుకు రాకపోవడంతో విద్యార్థినుల తల్లిదండ్రులు అయోమయంలో ఉన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎస్ఎస్ఏ ఉద్యో గులకు ఇచ్చిన హామీని అమలు చేస్తూ క్రమబద్ధీకరించాలని ఉద్యో గులు డిమాండ్ చేస్తున్నారు.

జిల్లాలో 450మంది ఎస్ఎస్ఏ ఉద్యోగులు..

జోగుళాంబ గద్వాల జిల్లాలో విద్యాశాఖతోపాటు ఇతర శాఖల్లో 450 మంది సమగ్ర శిక్షా ఉద్యో గులు విధులు నిర్వహిస్తున్నారు. కేజీబీవీల్లో 269, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు 10, డేటా ఎంట్రీ ఆపరేటర్లు 12, మెసెంజర్లు 9, ఐఈఆర్పీ 17, కేర్ గీవర్ 4, సీఆర్పీలు 32, పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లు 75, యేఆర్ఎస్ స్టాఫ్ 13, డీపీవో 9 మంది విధులు నిర్వ హిస్తున్నారు. అన్ని శాఖల్లో విధులు నిర్వ హిస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యో గులు సమ్మెలోకి వెళ్లారు.

ఎస్ఎస్ఏ ఉద్యో గుల డిమాండ్లు..

– వరంగల్ పట్ట ణంలోని ఏక శి ల పార్క్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు విద్యాశాఖలో సమగ్ర శిక్షా ఉద్యో గులను క్రమబద్ధీకరించాలి

– అప్పటి వరకు ఉద్యోగ భద్రతతో కూడిన హెచ్ఆర్ పాలసీతో కూడిన పే స్కేల్స్ ఇవ్వాలి

– ప్రతి ఉద్యోగికి జీవిత బీమా రూ.10 లక్షలు, ఆరోగ్య బీమా రూ.10 లక్షల సౌకర్యం కల్పించాలి.

– ఉద్యోగ విరమణ చేయనున్న, చేసిన ఎస్ఎస్ఏ ఉద్యో గులకు బెనిఫిట్స్ కింద రూ.25 లక్షల ప్రయోజనాలు కల్పించాలి

– ప్రభుత్వ, విద్యాశాఖ నియామకాల్లో వెయిటేజీ కల్పించాలి

– మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు ఇవ్వాలి

సీఎం ఇచ్చిన హామీని నెరవేర్చాలి..

సమగ్రశిక్షా అభియాన్‌లో ఏండ్లుగా విధులు నిర్వహిస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎస్ఎస్ఏ ఉద్యో గులను విద్యాశాఖలో విలీనం చేస్తూ క్రమబద్ధీకరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్‌లో ఎస్ఎస్ఏలు చేపట్టిన దీక్షలో స్పష్ట మైన హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని వంద రోజుల్లో నెరవేస్తారని ఎదురుచూశాం. ఏడాది డైనా ప్రభుత్వం పట్టించుకోక పోవడంతోనే నిరసన దిగాం. సీఎం ఇచ్చిన హామీని నిల బెట్టు కొని ఎస్ఎస్ఏ ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలి.

–ఉదయ్‌కిరణ్, ఎంఐఎస్ కోర్డినేటర్, అయిజ

సమానపనికి సమాన వేతనం ఇవ్వాలి..

సమగ్ర శిక్షా ఉద్యోగులకు సమానపనికి సమాన వేతనం అందించాలి. పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లుగా పాఠశాలల్లో ప్రభుత్వ ఉపాధ్యా యులతో సమానంగా విధులు నిర్వ హిస్తున్నాం. ఉద్యోగ క్రమబద్ధీకరణ, భద్రత, జీవిత బీమా, ఆరోగ్య బీమా, ఉద్యోగ విరమణ ప్రయోజనాలు లేక పోవడంతో అష్టక ష్టాలు పడుతున్నాం. ప్రభుత్వం వెంటనే ఎస్ఎస్ఏ ఉద్యో గులను క్రమబద్ధీకరణ చేయడంతోపాటు ప్రభుత్వ ఉద్యో గులకు కల్పించే అన్ని బెని ఫిట్స్‌ను సర్వే శిక్షా అభియాన్ ఉద్యో గులకు కలించాలి. – హాసియా పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్ జేఏహెచ్ఎస్, పులికల్, అయిజ మండలం

నేరాల నియంత్రణకు కృషి

- 2024లో 2,419 కేసులు నమోదు
- తగ్గిన గ్రేవ్, రేప్, హత్య, ఫోక్సో కేసులు
- ఫోన్ల రికవరీలో రాష్ట్ర స్థాయిలో గద్వాలకు 5వ స్థానం
- పెస్‌మీట్‌లో వివరాలు వెల్లడించిన ఎస్పీ తోట శ్రీనివాసరావు

గద్వాలలో వార్షిక క్రైం వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ తోట శ్రీనివాసరావు

గద్వాల అర్బన్, డిసెంబర్ 24 : నేరాల నియంత్ర ణకు పోలీస్‌శాఖ నిరంతరం కృషి చేస్తుందని జోగుళాంబ గద్వాల జిల్లా ఎస్పీ తోట శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో 2024 ఏడాదికి సంబంధించిన వార్షిక క్రైం రిపోర్ట్‌ను వెల్లడించారు. నేర నియంత్ర ణకు పోలీస్ అధికారులు తమవంతు పాత్ర పోషిస్తారని గుర్తు చేశారు. 2024లో గేమింగ్ యాక్ట్ అండ్ జూదం యాక్ట్‌లో 35 కేసుల్లో 263 మందిపై కేసు నమోదు చేసి రూ.10,91,754 స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై 53 కేసుల్లో 87మందిపై కేసులు నమోదు చేసి 950.74క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇసుక అక్రమ రవాణాలో 133 కేసులు కాగా 133మందిపై కేసులు నమోదు చేసి 204వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. లోక్‌అదాలత్ ద్వారా మొత్తం 13,758 కేసులు పరిష్కారమ య్యాయని, రోడ్డు ప్రమాదాల్లో 112 కేసులు నమోదు చేశామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 3,206 కేసులు నమోదు కాగా జరిమానాగా రూ.32,06,000 విధించామన్నారు. ఆయా కేసులలో 67మందికి జైలు శిక్ష, మిగతా కొన్ని కేసులలో ఇంకా తీర్పు రావాల్సి ఉందన్నారు. మోటర్ వెహికల్ యాక్ట్ కింద 1,03,535 కేసులు నమోదు చేయగా అందులో 43,617 కేసుల్లో రూ.5,09,74,260 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. ఈ పెట్టి విధానంలో 12,864 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. మహిళలకు సంబంధించి ఈ సంవత్సరం 186(రేప్-31, ఫోక్సో-44, ఇతర-111) కేసులు, సైబర్ నేరాలు 512 ఫిర్యాదుల తోపాటు డబ్బులు కోల్పోయిన ఘటనలో 50 కేసులు మొబైల్ ఫోన్ల చోరీపై 2,846 ఫిర్యాదు రాగా 1058 రికవరీ చేసి బాధితులకు అప్పగించామన్నారు. అలాగే అ అండ్ ఆర్డర్ నిర్వ హణతో పాటు మహిళలకు రక్షణ, ఆపరేషన్ స్మైల్, భరోసా కేంద్రం, ట్రాఫిక్, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, ప్రజావాణి, కమ్యూనిటీ పోలీసింగ్‌తోపాటు, స్పోర్ట్ నిర్వ హించడం, వివిధ వస్తు వులను విద్యార్థులకు అందజేసే సేవా కార్యక్రమాలు నిర్వ హించినట్లు వివరించారు. సమావేశంలో డీఎస్పీ సత్యనారాయణ, గద్వాల సీఐ శ్రీను, అలం పుల్ సీఐ రవిబాబు తదితరులు ఉన్నారు.

బలిజపల్లి గ్రామస్తుల నిరసన దీక్ష

పెద్దమందడి, డిసెంబర్ 24: మండలంలోని బలిజపల్లి గ్రామాన్ని జంగమాయిపల్లి గ్రామ పంచాయతీలో విలీనం చేయొద్దంటూ గ్రామస్తులు మంగళవారం నిరసన దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జయంతి, నాయకులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఏర్పడిన తర్వాతనే బలిజపల్లి గ్రామం అభివృద్ధి చెందిందన్నారు. గత ప్రభుత్వం గ్రామాన్ని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసిందని, ఇప్పుడు బలిజపల్లి గ్రామాన్ని జంగమాయిపల్లి గ్రామంలో విలీనం చేస్తే అభివృద్ధి కుంటుపడుతుందని అందు కే ప్రత్యేక పంచాయతీగానే కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు విట్ట శశివర్ధన్ డ్డి, సత్యశీలా డ్డి, గిరి జాడోతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

న్యాయవాదుల దీక్షకు మద్దతు

అయిజ, డిసెంబర్ 24 : జిల్లా కేంద్రంలోని పీజేపీ కార్యాలయాల సముదాయంలోనే కోర్టు భవనాలను నిర్మించాలని న్యాయవాదులు చేపట్టిన దీక్షకు అయిజ అఖిలపక్ష కమిటీ సంపూర్ణ మద్దతు ప్రక టిస్తున్నట్లు అధ్యక్షుడు ఆంజ నేయులు తెలిపారు. మంగళవారం పట్ట ణంలోని అఖిలపక్ష కమిటీ కార్యాలయంలో సమావేశమై చర్చించారు. జిల్లా ప్రజలకు ఆమోదయోగ్యమైన, అందుబాటులో ఉండే విధంగా కోర్టు భవనాలను నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు.

బంగారు దుకాణంలో చోరీ

ఖిల్లాఘణపురం, డిసెంబర్ 24 : మండల కేంద్రంలోని ఓ బంగారు దుకాణంలో చోరీ జరిగిన ఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన నారాయణదాస్ బంగారు దుకాణాన్ని నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. నారాయణదాస్ తమ్ము డైన శివకుమార్‌కు ఆరోగ్యం బాగా లేక పోవడంతో సోమవారం ఉదయం 10 గంటలకు మహబూబ్‌నగర్ దవాఖానకు తీసుకెళ్లి చికిత్స చేయించి సాయంత్రం తిరిగి వచ్చాడు. సాయంత్రం 7 గంటలకు తన షాపును పరి శీలించి ఇంటికి వెళ్లాడు. మంగళవారం ఉదయం 8 గంటలకు దుకా ణానికి వెళ్లగా తలుపు తాళం విరి గిపట్లు దుకా ణంలోని వస్తువులు చెల్లాచెదురుగా ఉన్నట్లు గమనించాడు. తన షాపులో ఉన్న వస్తు వులు తనిఖీ చేయగా 14 గ్రాముల బంగారం, 615 గ్రాముల వెండి చోరీకి గురైనట్లు గుర్తించాడు. వెంటనే నారాయ ణదాస్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేశ్‌గౌడ్ తెలిపారు.

క్రిస్మస్‌కు వేళాయే..

- విద్యుద్దీపాల వెలుగుల్లో చర్చీల ముస్తాబు

అయిజ/మల్దకల్, డిసెంబర్ 24 : క్రైస్తవ సోదరుల పవిత్ర పండు గైన క్రిస్మస్ వేడుకలకు వేళ్లెంది. బుధవారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకో నుటకు క్రైస్తవులు సిద్ధమ య్యారు. జిల్లా కేంద్రంతోపాటు వివిధ మండలాలు,గ్రామాల్లోని చర్చీల్లో ఉదయం నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చునున్నారు. ఇందు కోసం చర్చీలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. దీంతో ప్రార్థనా మందిరాల్లో ఆధ్యాత్మిక పరిమ ళాలు వెదజల్లనున్నాయి.

ఘనంగా ముందస్తు క్రిస్మస్

అయిజ, డిసెంబర్ 24 : పట్టణంలోని పలు ప్రైవేటు పాఠశాలల్లో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు చిట్టి పొట్టి పిల్లలు జీసస్, శాంటాక్లాజ్ వేషధారణలో అలంకరించారు. పాఠశాలల్లో పశువుల పాక, క్రిస్మస్ ట్రీలను ఏర్పాటు చేశారు. క్రిస్మస్ పండుగ విశిష్టతను విద్యార్థులకు హెచ్ఎంలు వివరించారు. అనంతరం కేక్‌లు కోసి సంబురాలు జరుపుకొన్నారు.

శాంటాక్లాజ్ వేషధారణలో విద్యార్థులు

నివేదిత పాఠశాలలో క్రిస్మస్

కొత్త కోట, డిసెంబర్ 24 : మండల కేంద్రంలోని నివేదిత పాఠశాలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఏంజల్స్, మరియమ్మ, శాంటా తాత వేషధార ణలో విద్యార్థులు అలరించారు. వారి నృత్యాలు ఆకట్టుకున్నాయి. క్రీస్తు బోధనలను ఉపాధ్యా యులు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రయ్య, ఏవో బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ వీణ, కోఆర్డినేటర్ స్వప్న, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నది.

న్యాయ చట్టాలపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న న్యాయమూర్తి మిథున్ తేజ

- అలంపూర్ న్యాయమూర్తి మిథున్‌తేజ

అలంపూర్ చౌరస్తా, డిసెంబర్ 24 : రైతులకు న్యాయ చట్టాలపై ప్రత్యేక అవగాహన కలిగి ఉండాలని అలంపూర్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి మిథున్ తేజ అన్నారు. మంగళవారం ఉండవల్లి మండల కేంద్రంలో వ్యవసాయ కేంద్రంలో రైతు ప్రత్యేక న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా న్యాయమూర్తి మిథున్‌తేజ హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ రైతులు అధికశాతం మంచితనం కలిగి ఉండటం వల్ల చాలా మంది మోసం చేస్తుం టారని అన్నారు. ప్రతి ఒక్క రైతు న్యాయ వ్యవస్థపై పూర్తిగా తెలుసు కోవాలన్నారు. రైతులు వివిధ రకాల పంటలు పండించి మంచి దిగుబడులు సాధించాలన్నారు. రైతులు దళారులను నమ్మకుండా క్రయ విక్రయాలను చేయాలని సూచించారు. కార్యక్రమంలో అలంపూర్ బార్ అసో సియేషన్ అధ్యక్షుడు సురేశ్‌కుమార్, న్యాయవాదులు శ్రీనివాసులు, తిమ్మా డ్డి, గజేందర్‌గౌడ్, ఆంజ నేయులు, వెంకటేశ్, కరుణాకర్, ఉమాపతి, మధు, ఉండవల్లి గ్రామ రైతు సంఘం సభ్యులుపాల్గొన్నారు.

కోర్టులో ఈ సేవ కేంద్రం ప్రారంభం

అలంపూర్,డిసెంబర్ 24 : అలం పుర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో మంగళవారం ఈ సేవ కేంద్రాన్ని తెలంగాణ హైకోర్టు జడ్జి మిథున్ తేజతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ కోర్టు ద్వారా మ్యానువల్‌గా పొందు తున్న సేవలను ఈ సేవా కేంద్రం ద్వారా ఎప్పటికపడు పొందవచ్చన్నారు.

మాజీ ఎమ్మెల్యే మర్రిని పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నేతలు

మాజీ ఎమ్మెల్యే మర్రికి పరామర్శ

అయిజ, డిసెంబర్ 24 : తండ్రిని కోల్పోయిన నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డిని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య పరామర్శించారు. మంగళవారం తిమ్మా జోట మండలం నేర్ల కుల్లిలో ఆయన స్వగృహానికి చేరుకుని మర్రి జంగిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు మత్తాలి, నాయకులు మాధవ్, రాజు ఉన్నారు.

నడిగడ్డ కళాకారులకు పురస్కారం

అయిజ రూరల్, డిసెంబర్ 24 : నడిగడ్డ కళాకారులకు అరుదైన పురస్కారం వరించింది. భాషా సాంస్కృతిక శాఖ యువ కళావా హిని తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో హైదరా బాద్‌లోని రవీంద్ర భార తిలో కళాకారుల సమ్మేళనం నిర్వ హించారు. జిల్లా జానపద కళాకారుల సంఘం అధ్యక్షుడు కొంకల ప్రసాదాచారి, ప్రధాన కార్యదర్శి సంకాపురం తిమ్మప్ప దంపతులకు అరుదైన పురస్కారం అందింది. పురస్కారాన్ని రాష్ట్ర జానపద కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షుడు, సంగీత, నాటక అకాడమీ చైర్‌పర్సన్ అలేఖ్య, సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ వెన్నెలమ్మ చేతుల మీదుగా వారు అందుకున్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

ఎడ్లబండ్ల గిరకపోటీలను ప్రారంభిస్తున్న బాసు హనుమంతు

గట్టు, డిసెంబర్ 24 : క్రీడలతో మానసికో ల్లాసం కలుగుతుందని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హనుమంతు అన్నారు. మండలంలోని బోయల గూడెంలో లక్ష్మీవేంక ట్వేరస్వామి జాతర సందర్భంగా కబడ్డీ టోర్న మెంట్, గిరక బండ్ల పోటీలను ఆయన మాజీ జెడ్పీటీసీ బాసు శ్యామలతో కలిసి ప్రారంభించారు. అంతకుముందు హనుమంతు, శ్యామల స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోనేశ్, నూర్‌పాషా, రామునా యకు, తిరుమలేశ్, రాజునాయుడు, నాగరాజు, బాసు గోపాల్, తిమ్మప్పగౌడ్, బీకే కృష్ణ, రామకృష్ణ, మద్దిలేటి, నర